# అపోహ ::

రుద్రావఝుల
సన్యాసిరావు

మా పాపు ప్రక్కనే రిక్షాల కార్ఖానా. నాయుడు దానికి అధికారి సుమారు 50 రిక్షాల దాకా ప్రతీరోజూ, వుంటాయి. ఉదయం ఆరుగంటల నుండి సాయంత్ర ఆరుగంటలవరకు రిక్షాకు అద్దెఅయిదు అణాలు.

కార్ఖానాలో సుమారు 65 రిక్షాలు వున్నాయి: రాత్రి, పగలు ఎవరో ఒకరు రిక్షాను తీసుకు వెళ్ళడం, ఇంకొకడు రిక్షాను షెడ్డులోపెట్టి నాయుడుగారి అయిదు అణాలు అద్దెడబ్బులు యిచ్చివెళ్లడం జరుగుతూ వుంటుంది.

ఇలా వెళ్ళి రావడాంతో, పెళ్ళివారి ఇల్లులాగ రాత్రి పగలు వుండడం నాకు ఆనందం కలిగించింది. దానివలన, రిక్షాలమీదే ఆధారపడేవారు అథమం 50 కుటుంబాలయి నా బ్రతుకుతున్నాయిగదా! గంటలో నాలుగు బేరాలు దొరకవచ్చు — నాలుగు బేరాలు కలిపి అయిదుఅణాలు సునాయాసంగావస్తాయి. మిగతా గంటలలోవచ్చే బేరం డబ్బులల్లా కుటుంబజీవనానికి వెచ్చించవచ్చు. శ్రమ అయినా కుటుంబపోషణకి అభ్యంతరం వుండకూడదు గదా—ఇట్టి జీవనోపాదికి కారకుడు నాయుడుగదా—నాయుడు మదుపుపెట్టి, రిక్షాలను తయారుచేయించాడు. చేయించిన రిక్షాలు లాగడానికి నచ్చేవారు చాలమంది. ఈ మోసేవారందరూ తమతమ జీవనోపాది కల్పించిన నాయుణ్ణి దీవిస్తూ వుండవచ్చు. ఇతని పేరు చెప్పకొని ఇన్నికుటుంబాల కాలక్షేపం జరుగుతున్నాది. తనూ నాలుగు డబ్బులు తిని వారికి నాలుగు డబ్బులు చేకూర్చు గాడీలను తయారు చేయించిన నాయుడు నిజంగా ధన్యుడు. అతని పేరు వూరు నిండియుండాలి.

ఒక నుయ్యి త్రవ్వించిన వానికి, ఒక ధర్మసత్రవు కట్టించినవానికి ఒక కోవిల ప్రతిష్ట చేయించిన వానికి ఎట్టి పుణ్యము లభించునో అట్టి పుణ్యమేమన నాయుడికి కూడ సిద్ధించక తప్పదు—అని నాలో నేనే అనుకుంటున్నాను. పాపులోని పెద్దవాచి గంటలు టంగు టంగుమని ఏడు కొడుతున్నాది. రిక్షాలు యిచ్చేస్తే వారు యిచ్చేస్తున్నారు—పుచ్చుకున్నవాళ్లు పుచ్చుకుంటున్నారు. నాయుడు కుర్చీలో చుట్టకాలుస్తూ కూర్చున్నాడు. ప్రక్కనున్న గుమస్తా డబ్బులు వసూలుచేసి పద్దులు రాస్తున్నాడు.

రిక్షాలాగే అప్పిగాడు ఆదారంటే రిక్షాలో సామానుతో పోతూ నాయుడుగారికి చూచి నమస్కరించేడు.

ఏంరా అప్పిగా నువ్వయిలార్రా—అని నాయుడు పిలిచాడు.

అప్పిగాడు చేతులు జోడించి దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

నువ్వు ఎప్పుడురా బండి పట్టుకు వెళ్లేవు?

ఉదయం ఆరుకు బాబు.

అయితే ఎప్పుడు నువ్వు తిరిగి నాకు యిచ్చేవాలి?

చిత్తం—సాయంత్రం ఆరుకి.

తెలుసునా ఆసంగతి?

చిత్తం — ఏలినవారు వేరే చెప్పాలా.

ఇప్పుడు ఎంత అయిందో తెలుసునా?

తెలీదు—బండీ యిచ్చేసి వేళ దగ్గరపడింది అనుకుంటా!

వేళఅయి, గంట అయింది తెలుసునా?

చిత్తం—యీ సామాను దించేసి వచ్చేస్తా.

టైముకి ఎందుకు రాలేదు?

అద్దె డబ్బులు దొరకలేదు. ఈరోజు అసలు యింకా రాలేదు. బాబయ్యా. ప్రభువులు కటాక్షించాలి. పెంచినా చంపినా ప్రభువులు మీరేగదా!

డాబులు బులాలు కొడదాం అనుకుంటువా—వెంటనే అద్దె చెల్లించి పెచ్చుగంటకి యింకో అణా జాస్తీ కట్టు.

అయిదు అణాలే దొరకలేదు—మరో అణా అంటే నేను బతకగలనా బాబయ్యా!

పోరా వెధవా నీ డాబులు నాకు తెలుసు. వెంటనే చెల్లించి బండి షెడ్డులో పెట్టు.

సామానుదింపేసి వస్తాను బాబయ్యా. శాస్త్రిలు గారు యింటికి యిచ్చేమన్నారు, వారో అణాయిస్తారు దానితో పావలా అవుతుంది. అది ఏలినవారికి ధాకలు చేసుకుంటా!

మిగతా డబ్బో?

గడిపెట్టాలి— మరో రోజు తీర్చుకుంటాను గాడిలాగి.

రిక్షా, నీ బాబు గాడిదనుకున్నావా ఏంటి?— రిక్షా ఉబ్బరగా వచ్చిందనుకున్నావా?

దొరకలేదని గడిపెట్ట మన్నాను—తప్పుమాట వుంటే క్షమించండి బాబు—వచ్చిన డబ్బులు మీకే యిచ్చేస్తున్నా. ఇంటికి కాని అయినా తీసుకుపోలేదు. ఈపూట తిండిఎలా గడుస్తుందో!

నీ యిష్టంవచ్చినట్టు పేలేవంటే దవడపళ్లు రాల గలవు. అప్పో సప్పోచేసి యిచ్చుగో గడపడానికి పెట్టుకోలేదు—అద్దె డబ్బులు యియ్యలేనివాడివి బండి ఎందుకు తీసుకు వెళ్లేవు?

ఏదో మీ అద్దెడబ్బులు చెల్లించగా మరో పావలావస్తే కుటుంబం బ్రతకాలని ఆశపడి తీసుకు వెళ్లేను—శరీరం కష్టమే మిగిలింది—డబ్బులు మిగల లేదు—అసలు రిక్షాలు జాస్తే అవటం వల్న బేరాలు ఎవరికి సరిగాలేవు. మాలో మాకే పోటీ—ఈ రోజు మధ్యాహ్నం చినుకులుకూడా పడడంవలన ఆ కాస్త బేరంకూడా లేదు.

నాయుడు ఏమిటో ఎలుగెత్తి జవాబు చెప్ప బోతున్నాడు. నేను మరి వినకపోయాను—సుఖిస్తు నారు గాబోలు అని భ్రమపడ్డాను—అదివట్టి అపోహ అయింది—జీవి ఉదయం మొదలు సాయింత్రం వరుకు కష్టపడింది. బండి అద్దె చెల్లుంచుకోలేక పోయాడు— ఆ శరీరకష్టం, అప్పు చీవాట్లు వచ్చేయి. అందరు రిక్షాల జీవనం యింతేనా?

ఎదురుగానున్న ఎంపోరియములో "కూలి నాలియు లేక కుడువకూడుయు లేక దేవుడా యనుచు వాపోయువారు కలరు మనదేశమున కోట్ల కొలది నేడు" అన్న పాట వినబడుతున్నాది—నాకు తెలియ కుండానే కళ్లవెంబడి రెండు అశ్రువులు రాలేయి.


## ఏజంట్లకు

జూన్‌లో వచ్చే
వార్షిక సంచిక
ఎన్నిప్రతులు కావలసింది
ఏప్రిల్ 25-వ తేదిలోగా
మా కార్యాలయానికి వ్రాయగోర్తాం.

మేనేజర్,

కథాంజలి



## సూర్యప్రభ

★

ఈనెలలో తొలిసంచిక వెలువడుతుంది.
సంచిక ఎన్నో ప్రత్యేకలతో క్రొత్త
సంగతులతో నిండివుంటుంది.

సంచిక వెల అణా